పల్లెల్లో మత్తు.. యువత చిత్తు

- గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసవుతున్న యువకులు
- గ్రామాల శివార్లలోని వ్యవసాయ బావులే అడ్డాలు
- చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు



దోమకొండ : గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తవుతోంది. జిల్లా సరిహద్దు గ్రామాలతో పాటు గ్రామాల్లోని వ్యవసాయ బావులు, శివారు ప్రాంతాలు అడ్డాలుగా మార్చుకుని గంజాయి ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నారు. పోలీసులు నిఘా ఉంచినా ఎలాంటి ఫలితం లేకుండా పోతోంది. అక్రమార్కులు మద్యం దుకాణాలు, కళాశాలలు, పాన్ దుకాణాలు, గొలుసు దుకాణాలను అడ్డాలుగా చేసుకుని యువకులే లక్ష్యంగా దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. పట్టణాల్లో పోలీసులు నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లెల వైపు గంజాయి వ్యాపారులు చూస్తున్నారు. జిల్లా సరిహద్దు కేంద్రాలైన బీబీపేట, దోమకొండ, మాచారెడ్డి, భిక్కనూరు మండలాల్లోని పల్లెలను టార్గెట్‌గా మత్తు పదార్థాల రవాణా జరుగుతుందని సమాచారం.

ఉచితంగా అలవాటు చేసి..

అక్రమార్కులు గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువకులు లక్ష్యంగా వల వేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటు చేసి, బానిసలుగా మార్చి, మిగితా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు తెలిసింది. మత్తుకు బానిసై జల్సాలకు అలవాటు పడి, ఇంట్లో తల్లితండ్రులు మందలిస్తే తిరగబడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తల్లితండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. మత్తుకు అలవాటు పడిన యువకులు మత్తులో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్న సంఘటనలున్నాయి. ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి నిఘా ఏర్పాటు చేయాలని, యువతను మత్తు పదార్థాల నుంచి కాపాడాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

దోమకొండ మండలంలో..

దోమకొండ మండల కేంద్రానికి చెందిన యువకుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి చివరికి ప్రాణాలు కోల్పోయాడు. ప్రతిరోజు స్నేహితులతో కలిసి వెళ్లి అర్ధరాత్రి తిరిగి ఇంటికి వచ్చేవాడు. గత రెండు నెలల క్రితం భిక్కనూరు పరిధి నుంచి దోమకొండకు మత్తులో బైక్‌పై వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో కోమాలోకి వెళ్లి చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబం బోరున విలపించింది.

చర్యలు తీసుకుంటాం..



గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించే వారి స్థావరాలు వివరాలు పోలీసులకు సమచారం అందించాలి. 100కు డయల్ చేయాలి. లేదా పోలీస్‌స్టేషన్‌లో మాకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం. గంజాయి సేవించి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. అలాంటి వారికి కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తాం.

– చింతం గణేశ్, ఎస్సై, దోమకొండ

ఘనంగా మాజీ సీఎం బర్త్‌డే





మహమ్మద్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న జెడ్పీచైర్ పర్సన్ దఫేదార్ శోభ రాజు, బాన్సువాడలో..

నిజాంసాగర్(జుక్కల్): మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని శనివారం మహమ్మద్‌నగర్, నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్‌నగర్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

బాన్సువాడ పట్టణంలో..

బాన్సువాడ : మాజీ సీఎం కేసీఆర్ బర్త్‌డేను శనివారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటి వద్ద డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. త్వరలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు.

దేవునిపల్లి శివాలయంలో..

కామారెడ్డి అర్బన్ : మాజీ సీఎం కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా దేవునిపల్లి శివాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యు.నరేష్, బీఆర్ఎస్ నాయకులు ఎల్.లక్ష్మిపతియాదవ్, మామిండ్ల అంజయ్య, శివభక్త కమిటీ నాయకులు నారాయణరావు తదితరులున్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు విజయ్ దేశాయ్ కేక్ కట్ చేశారు.

బాన్సువాడ రూరల్ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని మండలంలోని బోర్లంలో జరుపుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షులు గోపన్‌పల్లి సాయిలు, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదిదరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ బర్త్‌డేను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లో కేట్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఎంపీపీ పాల్త్య విఠల్, నాయకులు మల్లేశ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

కిసాన్ క్రెడిట్ కార్డ్‌ను వినియోగించుకోవాలి



భిక్కనూరు : రైతులు తమ పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం కిసాన్ క్రెడిట్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు మండల పశువైద్యాధికారి దేవేందర్ అన్నారు. శుక్రవారం భిక్కనూరు రైతు వేదికలో సదస్సు నిర్వహించారు. రైతులకు రుణాలు ఇస్తున్నామని కెనరా బ్యాంక్ మేనేజర్ సైపుల్లాఖాన్ పేర్కొన్నారు. రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ అపర్ణ, ఏవో రాధ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండల కేంద్రంతో పాటు దోస్తుపల్లిలో ఉపాధి పనులను శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి పనులకు వచ్చిన కూలీల హాజరు, ఉపాధి పనులు చేపడుతున్న తీరుపై కూలీలకు సూచనలు ఇచ్చారు. ఆయా గ్రామాల్లోని వన నర్సరీలను పరిశీలించారు. వన నర్సరీల సంరక్షణపై క్షేత్ర సహాయకులు దృష్టి సారించాలన్నారు.

టీచర్లు సమయపాలన పాటించాలి



భిక్కనూరు : ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని మండల పరిషత్ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బస్వాపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దన్నారు. వారికి నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు. పాఠశాల హెచ్‌ఎం జయదేవ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన అధ్యాపకులకు సన్మానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద ఉన్న మహిళ గురుకుల డిగ్రీ కళాశాల నుంచి డాక్టరేట్ పొందిన నలుగురి అధ్యాపకులను శనివారం ప్రిన్సిపాల్ రాధిక సన్మానించారు. కళాశాలలో ఇంగ్లిష్ విభాగం నుంచి వెంకటేశ్వర్ రావు, ఎకనామిక్స్ విభాగం నుంచి ఎస్ చంద్రిక, కామర్స్ విభాగం నుంచి ఆర్.శ్రీవాణి, హిస్టరీ విభాగం నుంచి డి.శ్రావణి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన పలు అంశాలపై పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేణుక, అకాడమిక్ కో–ఆర్డీనేటర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బీబీపేట : మండలంలోని యాడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంఘం చారి ఇటీవల ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఆయన కూతురు విద్యాభ్యాసానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచులు వెంకట్‌రావు, ప్రభాకర్ తదితరులున్నారు.

రేపు కనకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన



బాన్సువాడ : కనకదుర్గ దేవి స్థిర ప్రతిష్ఠ విగ్రహ మహోత్సవం కరపత్రాలను శనివారం సరస్వతి దేవి మందిరంలో ఆలయ ధర్మ కర్త శంభురెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు బాన్సువాడ సంగమేశ్వర కాలనీలోని దుర్గామాత ఆలయంలో కనకదుర్గ దేవి స్థిర ప్రతిష్ఠ విగ్రహమహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరిత, ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ, అర్చన, తుకారం, మామిళ్లరాజు తదితరులున్నారు.

సమాచారం..

19న రక్తదాన శిబిరం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆస్పత్రిలో ఈ నెల 19న రెడ్‌క్రాస్ సొసైటీ పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర జగద్గురు నరేంద్రాచార్య మహరాజ్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి సాయంత్ర 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. రక్తదానం చేసే వారు 7386694757కు ఫోన్ చేయవచ్చన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



రాజంపేటలో ప్రణీత్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



భిక్కనూరులో..



సదాశివనగర్‌లో..



తాడ్వాయి ఉన్నత పాఠశాలలో..

రాజంపేట : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలస్థాయిలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆన్లైన్ విధానంలో సాగిన పరీక్షలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాజంపేట విద్యార్థి ప్రణీత్ ప్రథమ స్థానంలో నిలవగా తలమడ్ల ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్ అజయ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. వీరికి బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం ఈశ్వర్ జ్ఞాపికలను అందజేశారు. మండలంలోని విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, చక్రపాణి, సాయి రెడ్డి తదితరులున్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : మండలంలో సైన్స్ టాలెంట్ పరీక్షను ఆన్‌లైన్ ద్వారా శనివారం నిర్వహించారు. మండలంలోని 9 స్కూళ్లకు చెందిన 18 మంది విద్యార్థులు ఆన్‌లైన్ టెస్ట్ హాజరుకాగా జంగంపల్లి హైస్కూల్‌కు చెందిన సహస్ర 38 మార్కులతో ఫస్ట్ రాగా, భిక్కనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన స్ఫూర్తిరెడ్డి 35 మార్కులతో సెకండ్ ప్లేస్ సాధించింది. వీరిరువురు 22న జరిగే జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్‌లో పాల్గొంటారని మండల ఇన్‌చార్జి రాజు తెలిపారు. వీరిరువురికి బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనాథ్ బహుమతులు అందజేశారు. గైడ్ టీచర్లుగా వ్యవహరించిన తమ్మళి రాజు, సరితను అభినందించారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భౌతిక, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంలపై టాలెంట్‌టెస్ట్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కల్యాణి సంగారెడ్డి, రాఘవరెడ్డి, రమేష్, ఉపాధ్యాయులు ప్రభాకర్, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. సృజనాత్మక పోటీల్లో లక్ష్మీప్రసన్న, జిల్లా స్థాయిలో సంజన ఉపన్యాస పోటీల్లో కీర్తి, కవిత పోటీల్లో ప్రత్యూష పాటల పోటీల్లో రాణించించారన్నారు. సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పృథ్వీరాజ్, రుచితలు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి గైడ్ టీచర్లుగా వ్యవహరించిన రాజేందర్, అరవింద్, వాసవిలను అభినందించారు.

దళితబంధు విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాజంపేట : దళిత బంధు నిధులు విడుదల చేయాలి కోరుతూ హైదరాబాద్‌లోని ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కరుణాకర్ దళితబంధు లబ్ధిదారులు శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రతి జిల్లా నుండి దళిత బంధు లబ్ధిదారులు గా ఎంపికైనా వారి లిస్ట్ ప్రభుత్వం వాటి పరిశీలన చేపడుతందరి త్వరలోనే దీని పై ఒక నిర్ణయం తీసుకుంటుంది తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, స్వామి , నర్సింలు ఎల్లం, నర్సింలు, ధనరాజ్, వెంకట్ లు పాల్గొన్నారు.

బ్లడ్ డోనర్స్‌కు అభినందన



కామారెడ్డి అర్బన్ : తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం 336 యూనిట్ల రక్తం సేకరించిన కామారెడ్డి రక్తదాతల సమూహం ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ శనివారం అభినందించారు. రక్తదాతల సమూహం వ్యవస్థాపకుడు డాక్టర్ బాలు, అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ప్రతినిధులు అనిల్‌కుమార్ తదితరులున్నారు.

విద్యార్థినులు మనోవేదనకు గురికావొద్దు



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : విద్యార్థినులు మనోవేదనకు గురి కావద్దని షీటీం సభ్యులు అన్నారు. శనివారం పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తే డయల్100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు సుప్రజ, సిబ్బంది తదితరులున్నారు.

ఆలయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని ఉత్తునూర్‌లో ఈనెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఖండేరాయ ఆలయ వార్షికోత్సవాలను సక్సెస్ చేయాలని వీడీసీ చైర్మన్ దొడ్లె రవి అన్నారు. శనివారం వార్షికోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. 26న స్వస్తి పుణ్యాహవచనం, 27న ముఖ్యదేవత పూజ, రాత్రి ఒగ్గుకథ, 28న సహస్ర ఘటాభిషేకం, బోనాల ఊరేగింపు, 29న శ్రీ ఖండేరాయ మహాదేవుని మాండళమ్మ వారి కల్యాణ మహోత్సవం, అన్నదానం, మార్చి–1న అగ్ని గుండాలు, రాత్రి ఒగ్గు కథ ఉంటుందన్నారు.

ఇష్టారాజ్యంగా కళాశాల నిర్మాణం

ఎల్లారెడ్డి : పట్టణంలోని రేణుక ఒకేషనల్ కళాశాల యాజమాన్యం కళాశాల నిర్వహణకు సంబంధించి అనుమతులు ఒకచోట పొంది మరో చోట కళాశాల నిర్వహిస్తున్నారని ఆల్‌ఇండియా స్టూడెంట్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కామారెడ్డి టౌన్ : కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కే సుజాతను మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు శనివారం సత్కరించారు. వేతనాల్లో పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్న ఖాతాలో జమకావడం లేదని, నాలుగు నెలల ఏరియర్స్ చెల్లించాలన్నారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేకర్, నాయకులు రాజనర్సు తదితరులున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అసెంబ్లీలో బీసీ కులగణన చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు షౌకత్‌అలీ, శ్యాంరావు, రాంచంద్రం తదితరులున్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి బీజేపీ నాయకులు జనార్దన్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో లింగాగౌడ్ తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో..



బాన్సువాడ : బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు కాలం చెల్లిపోయిందని, కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో దేవానంద్ దేశాయ్, అశోక్, దశరథ్, లక్ష్మణ్, వడ్డ రాములుతో పాటు మరో 40 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌సింగ్, బోయిని శంకర్, కొత్తకాపు కాంత్‌రెడ్డి తదితరులున్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



కామారెడ్డి అర్బన్ : ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని సన్మానించారు. ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పఠాన్ గౌస్‌ఖాన్, జిల్లా అధ్యక్షుడు ఎం శివరాంనాయక్, ప్రతినిధులు రాము, అనసూయ, సాయిబాబా, కిషోర్‌కుమార్, నరేష్‌యాదవ్ తదితరులున్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి



బాన్సువాడ : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకెళ్లాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయకుమారి అన్నారు. శనివారం కళాశాలలో క్రీడలదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఇంటర్ విద్యతోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. పరీక్షలంటే భయం కాకుండా ఇష్టంతో రాయాలని సూచించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థునులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గంగాధర్, రమ్యశ్రీ, పద్మ, స్వప్న, అనుపమ, అభిదలీ, జాఫర్ తదితరులు ఉన్నారు.

పోలీసులకు హెల్త్‌క్యాంప్



బాన్సువాడ : బాన్సువాడ పోలీస్‌స్టేషన్‌లో శనివారం పోలీసులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ప్రజల రక్షణలో భాగంగా నిత్యం కష్టపడుతున్న పోలీసులు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ శిబిరం నిర్వహిస్తున్నామని సీఐ కృష్ణ అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో ఉన్న పొదుపు సంఘాల మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేయాలిన డీపీఎం రమేశ్‌బాబు పేర్కొన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం రెండో రోజు తాడ్వాయి, రాజంపేట్ మండలాలకు చెందిన సీసీలు, వీవోఏలకు లఖపతి దీదీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నెలకు రూ. 10 వేల ఆదాయం సమకూర్చుకునేలా తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జగదీష్, రవీందర్, సాయిలు, రెండు మండలాల సీసీలు వీవోఏలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అధికారులకు సన్మానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన చందర్‌నాయక్‌ను శనివారం జెడ్పీటీసీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట, దోమకొండ, లింగంపేట జెడ్పీటీసీ సభ్యులు మనోహర్‌రెడ్డి, తిర్మల్‌గౌడ్, శ్రీలత, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్సై సుధాకర్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మహమ్మద్ నగర్ మండలంలోని ముగ్దుంపూర్, గాలీపూర్, తున్కిపల్లి తాండ, గున్కుల్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై సుధాకర్‌ను సన్మానం చేశారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డికి ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై మహేష్‌ను స.హ. చట్టం కమిటీ సభ్యులు సన్మానించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో స.హ. చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ ఎస్సైకి విన్నవించారు.

పంటకోతల పరిశీలన

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్ శివారులో శనివారం వ్యసాయ సహాయ సంచాలకురాలు రత్న శనగ పంటల కోతలను పరిశీలించారు. రబీలో వేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అనిల్, రేవంత్, ఏఈవో రాకేశ్, వ్యవసాయకళాశాల విద్యార్థులు విశ్వజ, ప్రీతి, శ్రేష్ఠ, స్వేత, శ్రీవిద్య తదితరులున్నారు.

బాధితురాలికి చెక్కు పంపిణీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన అజ్జపల్లి సంధ్యకు శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణా భవనంలో బీఆర్ఎస్ నాయకులు చెక్కును అందజేశారు. బాధితురాలు భర్త స్వామి బీఆర్ఎస్ పార్టీకి సభ్యత్వం తీసుకున్నారు. కాగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వామి మృతి చెందాడు. ప్రమాదభీమా క్రింద మంజూర్ అయిన రూ.లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ, నర్సింలు, మెట్టురాము తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు..

కామారెడ్డి అర్బన్ : నవంబర్‌లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన దేవునిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మీసాల నితిన్‌కుమార్‌కు పార్టీ తరపున చేయించిన ప్రమాద బీమా రూ.2.50 లక్షల చెక్‌ను ఫిల్మ్ సెన్సార్‌బోర్డు సభ్యుడు ఎ.రామకృష్ణగుప్తా శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కామారెడ్డి పట్టణ కార్యదర్శి లక్ష్మీపతియాదవ్ తదితరులున్నారు.

బీసీ బిల్లుతో సామాజిక న్యాయం

కామారెడ్డి అర్బన్ : రాష్ట్రంలో బీసీల జనగణన చేపట్టడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో భిక్కనూర్ మండల నాయకుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు మల్లేష్, రాజయ్య, బాలాగౌడ్, బాబుమియా, భద్రప్ప పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని నర్సింగ్‌రావ్ పల్లి గ్రామానికి చెందిన మల్లయ్యకు శనివారం స్థానిక ఏఎస్సై రాజేశ్వర్ సెల్‌ఫోన్ అప్పగించారు. నెల కిందట మల్లయ్య సెల్ పోగొట్టుకోగా ఫిర్యాదు చేయగా పోలీసులు ట్రేస్ చేసి తిరిగి ఫోన్‌ను మల్లయ్యకు అప్పజెప్పారు.